www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 12 డిసెంబర్ 2023

పశువైద్యశాలల్లో వసతుల కల్పనకుచర్యలు

'ప్రజాశక్తి' కథనానికి స్పందన

ప్రజాశక్తి-మండపేట

గ్రామీణ పశు వైద్యశాలలలో వసతుల కల్పనకు చర్యలు చేపడుతున్నట్లు పశుసంవర్ధక శాఖ రాయవరం ఎడి అనిత తెలిపారు. ఏడిద, అర్తమూరు, ద్వారపూడి గ్రామాల్లో ఉన్న పశువైద్యశాలలో పశువులకు చికిత్స అందించేందుకు ఏర్పాటుచేసిన బోన్లు విరిగిపోవడం, ఆస్పత్రి ఆవరణలో ఉన్న పైపు మరమ్మతులు గురి కావడంతో నీటి సౌకర్యం లేక వైద్యం కోసం పశువులు తీసుకొచ్చే పశుపోషకులు రైతులు పనిచేసే సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారని ఆదివారం 'ప్రజాశక్తి' వచ్చిన కథనం ప్రచురితమైంది. స్పందించిన ఆమె సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు.

అనిత, ఎడి, రాయవరం

నేటి నుంచి 'ఎన్యూమరేషన్'

జాయింట్ కలెక్టర్ ఎస్.నూపుర్ అజయ్

ప్రజాశక్తి-అమలాపురం

మిచౌంగ్ తుఫాన్ పంట నష్టాన్ని అంచనాలు వేయడానికి ఈనెల 12వ తేదీ నుండి 18వ తేదీ వరకు ఎన్యూమరేషన్ క్షేత్రస్థాయిలో ప్రారంభమవుతుందని, దీనిని సజావుగా నిర్వహించే విధంగా సంబంధిత శాఖలు పర్యవేక్షించాలని జాయింట్ కలెక్టర్ నూపుర్ అజయ్ అధికారులకు ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం జాయింట్ కలెక్టర్ .నుపుర్ అజయ్ సంబంధిత శాఖల క్షేత్రస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ నేటి నుంచయి ప్రారంభమయ్యే ఎన్యూమరేషన్ ప్రక్రియను విలేజ్, మండల స్థాయి కమిటీలు చేస్తాయన్నారు. ఈ కమిటీలు సేకరించిన సమాచారాన్ని ఆర్బికే సెంటర్లో ప్రదర్శించడం జరుగుతుందన్నారు. ఎవరైనా లబ్ధిదారులు ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవచ్చు అన్నారు. ఈనెల 18 నుంచి 22వ తేదీ వరకు ఎన్యూమరేషన్ సంబంధించి సోషల్ ఆడిట్ ఉంటుందన్నారు. సోషల్ ఆడిట్ అనంతరం దీనికి సంబంధించిన నివేదికను జిల్లా కలెక్టర్ సమర్పించడం జరుగుతుందని క్షేత్రస్థాయిలో జరిగే ఎన్యుమరేషన్ కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో పనిచేసి నివేదికలు తయారు చేయాలని జాయింట్ కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈనెల 15వ తేదీ నుంచి ప్రారంభమయ్యే ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించే విధంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం సంబంధించిన కిట్లు మండలాలకు చేరాయని, వీటిని సచివాలయాల వారీగా పంపిణీ చేసి ఆయా క్రీడాకారులకు అందించే విధంగా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాయింట్ కలెక్టర్ ఎంపిడిఒలు, మున్సిపల్ కమిషనర్లకు

అధికారులతో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్

పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ తో పాటు జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తిబాబు, జిల్లా వ్యవసాయ అధికారి ఓలేటి బోసు బాబు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

స్పందనలో సమస్యలకు పరిష్కారం

స్పందన జగనన్నకు చెబుదాం కార్యక్రమాలలో ప్రజల నుంచి అందే అర్జీలకు సంతృప్తికర పరిష్కార మార్గాలు చూపాలని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ నూపుర్ అజయ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం స్థానిక కలెక్టరేట్లోని గోదావరి భవన్లో స్పందన జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి జాయింట్ కలెక్టర్ నూపుర్ అజయ్, డిఆర్ఓ సిహెచ్.సత్తిబాబుతో కలిసి 219 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, ఈ సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలు అందడంలో ఏవైనా సమస్యలు తలెత్తితే , ఆ సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి ప్రతి సోమవారం జిల్లాస్థాయిలో మరియు వారానికి రెండుసార్లు మండల స్థాయిలో స్పందన జగనన్నకు చెబుదాం కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. జిల్లా అధికారులు తమ లాగిన్ లోకి వచ్చిన అర్జీలను 24 గంటల లోపు ఓపెన్ చేసి సంబంధిత క్షేత్రస్థాయి అధికారులకు పంపి త్వరితగతిన నాణ్యతతో కూడిన పరిష్కార మార్గాలను చూపాలన్నారు. ఒకసారి వచ్చిన ఫిర్యాదులు పునరావృతం కాకుండా పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమానికి 219 అర్జీలు రాగా రెవెన్యూ, వైద్య ఆరోగ్యం, ప్రభుత్వ సేవలు ,విద్యుత్,పంచాయితీ లకు సంబంధించిన అంశాలపై పిర్యాదులు అందాయి. కార్యక్రమంలో డిఆర్డిఎ పీడీ వి.శివ శంకర్ప్రసాద్, జిల్లా స్త్రీ శిశు సంక్షేమశాఖ సాధికారత అధికారి జివి.సత్యవాణి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పీడీ ఎస్.మధు సూదన్, గ్రామ వార్డు సచివాలయ నోడల్ అధికారి కె. భీమేశ్వర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎం.దుర్గారావు దొర, డిపిఒ వి.కష్ణకుమారి, ఇతర జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణం కోసం సిపిఎం ధర్నా

ప్రజాశక్తి -అమలాపురం

ముమ్మిడివరం నియోజకవర్గ కాట్రేనికోన మండలం పల్లంకుర్రు విత్తనాలవారిపాలెం గ్రామానికి వెళ్లే రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం పల్లంకుర్రు గ్రామపంచాయతీ అతి దగ్గరలో ఉన్న విత్తనాలవారిపాలెం గ్రామంలో సుమారు 60 కుటుంబాలు జీవనం సాగిస్తున్నామన్నారు. మా గ్రామానికి వెళ్లాలంటే ఒకటే మార్గం మరో మార్గం లేదు. మా గ్రామానికి రోడ్డు నిర్మాణం చేయాలని ప్రభుత్వ అధికారులకు, రాజకీయ నాయకులకు మొరపెట్టుకున్న మాకు న్యాయం జరగలేదు.మా గ్రామానికి రేషన్ దుకాణం ద్వారా సరఫరా చేసే రేషన్ బండి మా గ్రామానికి రావడం లేదు. కిలోమీటర్ దూరం వెళ్లి వద్దులు, వికలాంగులు తెచ్చుకునే పరిస్థితి ఉంది. చాలా ఇబ్బందులకు గురవుతున్నామ మాలో ఎవరికైనా అనారోగ్యం సంభవిస్తే అంబులెన్స్ వచ్చే పరిస్థితి కూడా లేదు. రోడ్డు లేని కరణంగా ఆటో రమ్మన్నా మీ గ్రామానికి ఆటో రాదని అంటున్నారు. వర్షం వస్తే మోటార్ సైకిల్ కూడా అతికష్టం పరిస్థితుల్లో వెళుతోంది. గర్భిణులు ,బాలింతలు ఆసుపత్రికి వెళ్లి రావాలన్నా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. మా గ్రామ పరిస్థితిని అర్థం చేసుకుని మా గ్రామానికి సిసి రోడ్ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. పస్తుతం ఎంఎల్ఎ పొన్నాడ సతీష్ కుమార్ ని మా గ్రామ ప్రజలందరూ ఆటోలు కట్టించుకుని అమలాపురంలో ఉంటున్న తన నివాసంలో ఆరు సార్లు కలవడం జరిగింది. వెళ్లిన ప్రతిసారి రూ.5 వేల వరకు ఖర్చు అవుతోంది. అదిగో ఇదిగో అంటూ చెప్పుకొచ్చారే తప్ప మా గ్రామానికి రోడ్డు నిర్మాణం చెయ్యలేదు. తమరైన మా గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న బాధను అర్థం చేసుకుని సిసి రోడ్డు నిర్మాణం జరిగేటట్టు చర్యలు తీసుకోవాలని స్పందన కార్యక్రమంలో డిఆర్ఓ సత్తిబాబుకి వినతిపత్రం అందజేశాము.

కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు, విత్తనాలవారిపాలెం గ్రామస్తులు

ఈ ధర్నాలో సిపిఎం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు పీతల రామచంద్రరావు పాల్గొని మద్దతును తెలియజేయడం జరిగింది. తక్షణం విత్తనాలు వారి పాలెం గ్రామ రోడ్డు నిర్మాణం చేపట్టాలని లేని పక్షంలో ఉద్యమం తీవ్రతరం చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం కాట్రేనికోన మండల కార్యదర్శి విత్తనాల రాంబాబు నాయకులు వి.మోహనరావు, గ్రామస్తులు విత్తనాల శ్రీనివాసరావు, దండే రమేష్ , కూరాటి శ్రీనివాసరావు, గుబ్బల సుబ్రమణ్యం, గుత్తుల శ్రీనివాసరావు, కాశి మహాలక్ష్మి, విత్తనాల గంగిశెట్టి, వి నాగలక్ష్మి, వి అనసూయమ్మ , పాపమ్మ పార్వతి కనకదుర్గ, భవాని, మణి, లక్ష్మి, పద్మ, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో గృహాలను త్వరితగతిన పూర్తి చేయాలి

మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్

ప్రజాశక్తి అమలాపురం

టిడ్కో గృహాలను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అధికారులను ఆదేశించారు. రవాణా శాఖ మంత్రి విశ్వరూప్ క్యాంపు కార్యాలయంలో అమలాపురం మున్సిపాలిటీ పరిధిలో నిర్మాణంలో ఉన్న గహసముదాయాల నిర్మాణాలపై మున్సిపల్ కమిషనర్, ఇంజనీరింగ్ అధికారులతో సోమవారం మంత్రి సురేష్ సమీక్షించారు. పేదలందరికీ ఇళ్లు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మాణాలు పూర్తి చేస్తుందని అధికారులు అలసత్వం వీడాలని ఆయన అన్నారు. టిడ్కో గృహల నిర్మాణాలను త్వరగా నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలన్నారు. అన్ని మౌలిక వసతులతో పూర్తి చేసేందుకు ఇంజనీరింగ్ అధికారులు దృష్టి సారించాలని అన్నారు. పురపాలక సంఘం పరిధిలో అభివృద్ధి పనులు, పారిశుధ్య కార్యక్రమాల అమలు తీరు గురించి మంత్రి సమీక్షించారు. ఈ సమావేశంలో మంత్రి విశ్వరూప్, కమిషనర్ నాయుడు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సురేష్

గుర్రపు డెక్క, చెత్త తొలగించాలి: ఎంఎల్‌సి ఐవి

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం డ్రైన్ లో పేరుకుపోయిన గుర్రపు డెక్క, చెత్త తొలగింపుకు చర్యలు చేపట్టాలని రైతులు, ఎంఎల్సి ఇళ్ల వెంకటేశ్వరరావు డ్రైన్ల అధికారులకు విజ్ఞప్తి చేశారు. అయితే దీనిపై ముందు జాగ్రత్త చర్యలు చేపట్టలేదని ఎంఎల్సి ఐవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తుపాను అనంతరం కూడా డ్రైన్ల అధికారులు ఏమీ చేయలేని పరిస్థితి పట్ల ప్రజలు ఆందోళన చెందుతున్నారని ఆయన అన్నారు.

ఇప్పటికైనా అధికారులు వరి చేల్లో నీరు బయటకు వెళ్లేలా ఏర్పాట్లు చేయాలన్నారు. అందుకు డ్రైన్లలో యుద్ధ ప్రాతిపదికన గుర్రపు డెక్క తొలగించాలని ఎంఎల్సి ఐవి మరొకసారి అధికారులకు ఈసందర్భంగా విజ్ఞప్తి చేశారు.

సాధించిన పతకాలతో పిల్లి వందన

అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్‌లో 'వందన' సత్తా

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం హెల్త్ అండ్ ఫిట్నెస్ జిమ్‌లో పవర్ లిఫ్టింగ్ శిక్షణ పొందుతున్న అమలాపురానికి చెందిన పిల్లి వందన అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో సత్తా చాటింది. మలేషియాలో జరిగిన ఆసియా క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్షిప్-2023 పోటీల్లో సోమవారం జరిగిన 84 కేజీలు విభాగం సబ్ జూనియర్ లో స్క్వాట్ సిల్వర్ మెడల్, బెంచ్ ప్రెస్ బ్రాంజ్ మెడల్, డెడ్ లిఫ్ట్ బ్రంజ్ మెడల్, ఓవరాల్‌గా బ్రాంజ్ మెడల్స్‌ను మొత్తం 4 మెడల్స్ సాధించింద. ఆమె అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో సత్తాను చాటింది. ఆసియా పవర్ లిఫ్టింగ్ పోటీల్లో తతీయ స్థానం సాధించిన పిల్లి వందనను బిజెపి జిల్లా అధ్యక్షుడు యాళ్ల దొరబాబు, కోనసీమ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు ఏనుమల కష్ణ పద్మరాజు, జిమ్ కోచ్ కంకిపాటి వెంకటే శ్వరరావు, తల్లిదండ్రులు పిల్లి సాయిబాబా, పిల్లి వెంకటలక్ష్మి అభినందనలు తెలిపారు.

అన్నా క్యాంటీన్లు కొనసాగిస్తాం

- యువగళంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్
- 3 వేల కిలోమీటర్లు మైలురాయిని చేరుకున్న పాదయాత్ర

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర సోమవారానికి 3 వేల కిలోమీటర్ల మైలు రాయిని చేరుకుంది. తుని నియోజకవర్గం తేటగుంట పంచాయతీలో ఈ మజిలీకి గుర్తుగా అన్నా క్యాంటీన్లు మళ్లీ ప్రారంభిస్తామని లోకేశ్ హామీ ఇస్తూ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. తేటగుంట విడిది కేంద్రం నుంచి 219 వ రోజు యువగళం పాదయాత్ర ప్రారంభమైంది. 3 వేల కిలోమీటర్లు పూర్తి అయినందున గుర్తుగా తుని యనమల గెస్ట్ హౌస్ వద్ద లోకేష్ పైలాన్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బాలకష్ణ కుమారుడు నందమూరి మోక్షజ్ఞ, చిన్నల్లుడు భరత్, లోకేష్ కుమారుడు దేవాన్ష్, భార్య బ్రాహ్మణి పాల్గొన్నారు.

తేటగుంట పద్మనాభ ఫంక్షన్ హాలు వద్ద ఆర్ఎంపి డాక్టర్లు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం వైద్య, ఆరోగ్యరంగాన్ని నిర్వీర్యం చేసిందన్నారు. తాము ప్రత్యేక మెడికల్ బోర్డు ఏర్పాటుచేసి ఆర్ఎంపిలను కమ్యూనిటీ మెడిక్స్‌గా గుర్తించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. చామవరం గేటు వద్ద కోటనందూరు మండల ప్రజలు ఆయన్ని కలిశారు. సమస్యలను విన్నవించారు. లోకేష్ మాట్లాడుతూ జగన్ పాలనలో ఇరిగేషన్ రంగం పూర్తిగా నిర్వీర్యమైందన్నారు. కొత్తప్రాజెక్టుల మాట ఎలా ఉన్నా ఉన్న ప్రాజెక్టులకు గ్రీజు కూడా పెట్టని పరిస్థితి దాపురించిందన్నారు. టిడిపి అధికారంలోకొచ్చాక తాండవ రిజర్వాయర్‌కు మరమ్మతులు నిర్వహించి, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచుతామని హామీ ఇచ్చారు. తుని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద పలువురు విద్యార్థులు ఘనస్వాగతం పలికారు.

ఎస్.అన్నవరం సాయివేదిక వద్ద కాపు సామాజికవర్గం ప్రతినిధులతో నిర్వహించిన ముఖా ముఖి సమావేశంలో లోకేశ్ మాట్లాడారు. జగన్ కాపులను నమ్మించి ద్రోహం చేశారన్నారు. కాపు కార్పొరేషన్‌కు ఒక రూపాయి కూడా కేటాయించలేదన్నారు. మంత్రి రాజా అక్రమాలు మితిమీరాయని, అక్రమాలు, అవినీతిపై విచారణ జరిపి వడ్డీతో సహా మంత్రితో కట్టిస్తామని తెలిపారు. అధికారంలోకొచ్చిన వెంటనే విదేశీ విద్యా పథకం అమలు చేస్తామని హామీ ఇచ్చారు.

పాదయాత్ర చేస్తున్న నారా లోకేష్, పాల్గొన్న నారా బ్రాహ్మణి, టిడిపి నాయకులు, కార్యకర్తలు

భవన నిర్మాణ రంగ కార్మికులతో మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ అవినీతిదాహం కారణంగా నిర్మాణరంగం కుప్ప కూలిందన్నారు. బినామీ కంపెనీలతో ఇసుకను దోచేసి పొరుగు రాష్ట్రాలకు తరలించి సొమ్ము చేసుకోవడంతో రాష్ట్రంలోని 40లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు రోడ్డునపడ్డారన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నుండి సుమారు రూ.3వేల కోట్లు దారి మళ్లించి అన్యాయం చేశారన్నారు.

పాదయాత్ర మధ్యలో దళిత నాయకులతో మాట్లాడుతూ వైసిపి హయాంలో దళిత మహిళలపై అత్యాచారాల్లో ఎపి మొదటి స్థానంలో ఉందన్నారు. సబ్ ప్లాన్ నిధులు దారిమళ్లించి దళితవాడల్లో అభివృద్ధికి మంగళం పాడారని విమర్శించారు. జగన్ రద్దు చేసిన 27 దళిత సంక్షేమ పథకాలను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు. ఎస్‌సి బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేస్తామని, ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేస్తామన్నారు.

జిల్లాలో ముగిసిన యువగళం పాదయాత్ర

యువగళం పాదయాత్ర సోమవారం సాయంత్రానికి జిల్లాలో పూర్తయింది. తాండవ బ్రిడ్జి మీదుగా విశాఖ జిల్లా పాయకరావుపేటలోకి ప్రవేశించింది. అక్కడ లోకేశ్‌కు అనకాపల్లి జిల్లా టీడీపీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. పాయకరావుపేట ఇన్‌ఛార్జి వంగలపూడి అనిత నేతత్వంలో కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉభయ గోదావరి జిల్లాల సమన్వయకర్త ప్రత్తిపాటి పుల్లారావు, పార్టీ నాయకులు కెఎస్ జవహర్, నిమ్మకాయల చినరాజప్ప, సానా సతీష్ బాబు, హరీష్ మాధుర్, జ్యోతుల నవీన్, జ్యోతుల నెహ్రూ, కొండబాబు, యనమల దివ్య, ఆదిరెడ్డి వాసు, బొడ్డు వెంకటరమణ, అయితాబత్తుల ఆనందరావు తదితరులు వీడ్కోలు పలికారు.

పారిశుధ్య పనులు పరిశీలిస్తున్న సర్పంచ్ రాజ్ కుమార్

భీమనపల్లిలో పారిశుధ్య పనులు

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

తుపాను కారణంగా కురిసిన భారీ వర్షాలకు భీమనపల్లిలో నీట మునిగిన ప్రాంతాల్లో సోమవారం పారిశుధ్య పనులు చేపట్టారు. భీమనపల్లి సర్పంచ్ పెయ్యల రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో కెఎఫ్‌డబ్ల్యూ కాలనీ తదితర ప్రాంతాల్లో బ్లీచింగ్, క్లోరినేషన్ పనులు చేపట్టారు. ఆయా ప్రాంతాల్లో పారిశుధ్య పనులను సర్పంచ్ రాజ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి పెట్టా నాగేశ్వరరావులు పర్యవేక్షించారు. వారు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంటే ఎటు వంటి అంటురోగాలు దరిచేరవన్నారు.

ఆహ్వానపత్రిక అందజేస్తున్న ఎంపిపి దంపతులు

సిఎం జగన్‌కు వివాహ ఆహ్వానపత్రిక అందజేత

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

తమ కుమార్తె వివాహానికి వచ్చి ఆశీర్వదించాలంటూ సిఎం జగన్ కు ఎంపిపి దంగేటి వీర అచ్యుత జానకి రాంబాబు దంపతులు ఆహ్వాన పత్రిక అందించారు. తాడేపల్లిలో సోమవారం సిఎం జగన్‌ను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ తనయుడు డాక్టర్ శ్రీకాంత్, ఎంపిపి దంపతులు కలిశారు. తమ కుమార్తె సాయి భాస్కర దత్తకళ, శ్రీరంగతేజ్‌ల వివాహం ఈనెల 15న అమలాపురంలో జరుగు తుందని వివాహానికి తప్పక రావాలని సిఎం జగన్‌ను ఎంపిపి దంపతులు కోరారు.

'యువగళాని'కి విశేష స్పందన

ప్రజాశక్తి-మండపేట

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. ఈ పాదయాత్ర 3000 కి.మీ పూర్తి చేసుకున్న సందర్భంగా సోమారం స్థానిక పార్టీ కార్యాలయంలో నుంచి లోకేష్ కు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు ఉంగ రాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పైప్‌లైన్‌కు మరమ్మతులు

నేడు నీటి సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-మండపేట

స్థానిక సత్యశ్రీ రోడ్డులోని మున్సిపల్ హైస్కూల్ వద్ద పట్టణానికి తాగునీరు అందించే పైపులైన్ పాడవడంతో దానికి మరమ్మతులు చేపడుతున్నామని మున్సిపల్ కమిషనర్ టి.రామ్ కుమార్ సోమవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ పైప్‌లైన్ మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు సప్తగిరి థియేటర్, సంగం కాలనీ, బ్యాంకు కాలనీ, గొల్లపుంత కాలనీ మినహాయించి మిగిలిన అన్ని ప్రాంతాల్లో నీటి సరఫరా నిలిపివేస్తామని పట్టణ ప్రజలు సహకరించాలన్నారు.

బాధిత కుటుంబానికి సాయం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అయినవిల్లి మండలం వీరవల్లిపాలెం గ్రామానికి చెందిన పురంశెట్టి రాము దంపతులు జనుపల్లె నల్లమిల్లి కాలనీలో నివాసం ఉంటున్నారు. ఇటీవల రాముకి బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో ఆ కుటుంబం ఇబ్బందులు పడుతోంది. ఈ విషయం జనసేన నాయకులు మోటూరి వెంకటేశ్వరరావు ద్వారా తెలుసుకున్న సూరపరెడ్డి సురేష్, గనిశెట్టి వెంకటేశ్వరరావు, సోడే ప్రసాద్‌ల సహకారంతో సోమవారం ఒక నెలకు సరిపడా నిత్యావసరాలు ఆ కుటుంబానికి అంద జేశారు. రాము భార్య వీరందరికీ కృతజ్ఞతలు తెలిపింది.

కార్టూన్ 'నిజం'

నీకంతగా.. దురదగా వుంటే..
వేరే హాస్పిటల్ కెళ్లాల్సింది...!!

పలుచోట్ల 'ఆడుదాం ఆంధ్రా' కిట్ల పంపిణీ

అయినవిల్లిలో కిట్లను అందజేస్తున్న ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో పలుచోట్ల సోమవారం ఆడుదాం ఆంధ్రా కిట్లను ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు.

రామచంద్రపురం ఆడుదాం ఆంధ్రా కిట్లను రాష్ట్ర మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ సోమవారం పంపిణీ చేశారు. కె.గంగవరం మండలం లో ఆడుదాం ఆంధ్రాలో చేపడుతున్న కార్యక్రమాలను పరిశీలించి అమలు జరుగుతున్న తీరును అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేవిధంగా కషి చేయాలన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, ఆయా విభాగాల కిట్లు పంపిణీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిపి పంప నాగమణి, సర్పంచ్ పిల్లి రాంబాబు, దంగేరు సర్పంచ్ కొప్పిశెట్టి వెంకటరమణ, అద్దంపల్లి సర్పంచ్ చింతపల్లి లక్ష్మి, వైస్ ఎంపిపి దూడల నాగేశ్వరరావు, చింతపల్లి వాసు స్థానిక ప్రజాప్రతినిధులు ,అధికారులు తదితరులు పాల్గొన్నారు. **అయినవిల్లి** అయినవిల్లి మండలంలో 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమంలో భాగంగా క్రికెట్, టెన్నిస్, వాలీబాల్, ఖోఖో, ఇతర గేమ్స్‌కు సంబంధించిన కిట్లను సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు చేతుల మీదుగా పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 సంవత్సరాలకు పైబడిన వారందరినీ క్రీడల్లో భాగస్వా మ్యం చేయడం ద్వారా శారీరక, మానసిక దృఢత్వం సాధించడం, సంతో షాన్ని పంచుకోవడం సాధ్యమవుతుందన్నారు. క్రీడా సంస్కృతిని విస్తృతం చేసే దిశగా జగన్ ప్రభుత్వం అడుగులు వేస్తోందని అన్నారు. అందుకోసం ప్రభుత్వం గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు వివిధ దశల్లో క్రీడా పోటీలు నిర్వహిస్తుందని అన్నారు. ఈ నెల 15 నుంచి జరిగే క్రీడా పోటీల్లో మండల స్థాయిలో అందరూ పాల్గొని నియోజకవర్గ స్థాయిలో, జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో పాల్గొనాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపిపి మట్టపర్తి నాగ విజయలక్ష్మి, జెడ్‌పిటిసి సభ్యుడు గన్నవరపు శ్రీనివాసరావు, ఎంపిడిఒ వెంకటాచార్యులు, ఎఎంసి ఛైర్మన్ వేటుకురి వెంకటరాజు, వైసిపి మండల అధ్యక్షులు కుడుపూడి విద్యాసాగర్ వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపిటిసి సభ్యులు, నాయకులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



కె.గంగవరం మండలంలో కిట్లు అందజేస్తున్న మంత్రి వేణుగోపాలకృష్ణ

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - దేవరపల్లి

దేవరపల్లి మండలం యర్నగూడెం వద్ద జాతీయ రహదారిపై రోడ్డు సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డారు. గుంటూరు నుంచి అన్నవరం వెళ్తున్న టెంపో వాహనం అదుపుతప్పి ట్యాంకర్‌ను ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. స్థానికులు అందించిన సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. వారి వివరాలు తెలియాల్సి ఉంది.

పంటను ధ్వంసం చేసిన 34 మందిపై కేసు

ప్రజాశక్తి - గోపాలపురం

కోర్టు ఆదేశాలను ధిక్కరించి ఇద్దరు రైతుల పంటలను ధ్వంసం చేసిన 34 మందిపనై కేసు నమోదు చేశామని ఎస్ఐ కె.సతీష్‌కుమార్ తెలిపారు. మండలంలోని భీమోలులో ఆదివారం కొంత మంది పంటలను ధ్వంసం చేసిన విషయం విదితమే. యజమానుల ఫిర్యాదు మేరకు పంట ధ్వంసానికి పాల్పడిన 34మందిపై కేసులు నమోదు చేశామన్నారు. రూ.5లక్షలు నష్టం వాటిల్లినట్టు ఫిర్యాదులో పేర్కొన్నారని తెలిపారు.

'వైఎస్ఆర్ లా నేస్తం'తో 81 మందికి లబ్ధి

ప్రజాశక్తి-అమలాపురం

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో వైఎస్ఆర్ లా నేస్తం ద్వారా 81 మంది యువ న్యాయవాదులకు నెలకు ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున ఆరు నెలలకు గాను మొత్తం రూ.60 వేల తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి సిఎం జగన్ బటన్ నొక్కి ఆయా లబ్ధిదారులు ఖాతాలకు విడుదల చేశారని జాయింట్ కలెక్టర్ ఎస్.నూపుర్ అజయ్ తెలిపారు. సోమవారం సిఎం జగన్ తాడేపల్లి నుంచి రాష్ట్రంలోని జూనియర్ న్యాయవాదులకు నెలనెలా చెల్లించే రూ.5వేలు స్టైఫండ్ మొత్తాన్ని బటన్ నొక్కి విడుదల చేశారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గా ఉన్న సమయంలో 38 మంది జూనియర్ న్యాయవాదులకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూర్చడం జరిగిందన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఏర్పడిన తర్వాత 43 మంది జూనియర్ న్యాయవాదులు తో కలిపి మొత్తం 81 మంది యువ న్యాయవాదులకు లబ్ధి చేకూరుతుందనితెలిపారు. శాసన మండలి సభ్యులు కుడుపూడి సూర్యనారాయణ మాట్లాడుతూ యువ న్యాయవాదులకు లా నేస్తం స్టైఫండ్ ఆర్థిక స్వావలంబన చేకూరుతుందని పేర్కొన్నారు. అమలాపురానికి చెందిన యువ న్యాయవాది శ్రీనివాస్ మాట్లాడుతూ తాను అమలాపురంలోని బార్ అసోసియేషన్లో ఎన్రోల్మెంట్ అయి ఉన్నానని, 2019 నుంచి వైఎస్ఆర్ లా నేస్తం ద్వారా లబ్ధి పొందుతున్న అన్నారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు ద్వారా వెనుకబడిన తరగతులకు చెందిన తాము తమ కుటుంబం ఎన్నో ప్రయోజనాలు పొందామని వైఎస్ఆర్ లా నేస్తం ద్వారా తనకు ఎంతో మేలు జరుగుతుందని, ఉన్నత చదువులతో పాటు పోటీ పరీక్షలకు వెళ్లడానికి ఈ మొత్తం దోహదపడుతుందని యువ న్యాయవాది శ్రీనివాస్ వివరించారు.

ఈ కార్యక్రమంలో వక్ఫ్ బోర్డు జిల్లా అధ్యక్షులు షేక్ ఖాదర్, లా నేస్తం ద్వారా లబ్ధి పొందుతున్న న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ లా నేస్తం కార్యక్రమంలో పాల్గొన్న జెసి తదితరులు

యానాం వార్తలు

నూతన వేతన ఒప్పందం అమలు చేయాలి

ప్రజాశక్తి-యానాం

వినతిపత్రం అందిస్తున్న రైస్ మిల్ కార్మికులు

యానాం రైస్ మిల్ కార్మికులకు నూతన వేతన ఒప్పంద అమలు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జి.దుర్గా ప్రసాద్ డిమాండ్ చేశారు. సోమవారం అసిస్టెంట్ లేబర్ ఇన్‌స్పెక్టర్‌ను సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ రెండేళ్ల కాలపరిమితితో చేసుకున్న ఒప్పందం ఈ నెల ఒకటో తేదీతో ముగిసిపోయిందని తెలిపారు. నూతన వేతన ఒప్పందం చేయాలని యాజమాన్యంను కోరి 25 రోజులు గడిచినా స్పందించడం లేదన్నారు. యానాంలో కార్మికుల పరిస్థితి చాలా దారుణంగా ఉందని, ఏ ఒక్క పరిశ్రమలోనూ కనీస వేతనాలు అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని పరిశ్రమలు స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించడం లేదని, స్థానికులకు ఉపాధి కల్పించకపోతే సిఐటియు ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని హెచ్చరించారు. తమ వినతిపై అసిస్టెంట్ లేబర్ ఇన్‌స్పెక్టర్ సానుకూలంగా స్పందించారని, త్వరలోనే యాజమాన్యానికి, కార్మికులకు జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి సమస్యకు పరిష్కారం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో సలాది నాగబాబు, త్రికోటి శీను, దాసరి రాజు, కొప్పిశెట్టి సూరిబాబు, కొప్పిశెట్టి నాగేశ్వరరావు, యాళ్ల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

10 వేల మందికి అన్నదానం

ప్రజాశక్తి-రామచంద్రపురం

కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో ద్రాక్షారామ భీమేశ్వరాలయనికి భక్తులు పోటెత్తారు. సోమవారం తెల్లవారుజాము నుంచి రాత్రి వరకు భక్తులు కిక్కిరిసిపోవడంతో మెయిన్ రోడ్లన్నీ జన సందోహంతో నిండిపోయాయి. ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పదివేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎటు చూసినా ప్రయాణికులు నిండిపోవడంతో రోడ్లన్నీ కిటకిటలడాయి. అదేవిధంగా హసన్ బాద భీమేశ్వరాలయంలోనూ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఏర్పాట్లను ఆలయ ఇఒ తారకేశ్వరరావు పర్యవేక్షించారు. పోలీసులు భారీ ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేసి ట్రాఫిక్ నియంత్రణ చేశారు.

పేరూరు సచివాలయం-3లో సంక్షేమ బోర్డును ప్రదర్శిస్తున్న సర్పంచ్ తదితరులు

ప్రజా సంక్షేమమే సిఎం జగన్ లక్ష్యం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

ప్రజా సంక్షేమమే సిఎం జగన్ లక్ష్యమని పేరూరు సర్పంచ్ దాసరి అరుణ అన్నారు. అమలాపురం మండలం పేరూరు సచివాలయం-3 లో వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమం సర్పంచ్ దాసరి అరుణ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ సచివాలయ పరిధిలో ఉన్న మొత్తం జనాభా 2658 మంది, 851 కుటుంబాల్లో 792 కుటుంబాలు డైరెక్ట్ బ్యాంక్ ట్రాన్స్‌ఫర్ ద్వారా రూ.10,05,73,425, అలాగే నాన్ డిబిటి ద్వారా రూ.3,96,40,394 లబ్ధి పొందారన్నారు. ఈ రెండు కలిపి మొత్తం ఈ సచివాలయ పరిధి కుటుంబాలకు చేకూరిన లబ్ధి రూ.14,02,13,819 అని అక్కడ హాజరైన కుటుంబాలకు వివరించారు. అనంతరం లబ్ధిదారులు పొందిన సంక్షేమ బోర్డును ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు చోళ్లంగి సుబ్బురామ్, వాసంశెట్టి శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి సభ్యుడు దాసరి డేవిడ్, వైసిపి నాయకులు మొటూరి సత్తిబాబు, అమ్ము శ్రీను, ముత్తాబత్తుల సత్యనారాయణ, ఇఒపిఆర్‌డి మల్లికార్జునరావు, ఇంచార్జి కార్యదర్శి శ్రీనివాస్, సచి వాలయ సిబ్బంది, ఎఎన్ఎంలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధిని విస్మరించిన 'వేదాంత'

ఎస్.యానాం రవ్వ ప్లాంట్‌ను స్తంభింపజేసిన నిరుద్యోగ యువత

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

ఎస్.యానాంలో ఉన్న వేదాంత ఆయిల్ కంపెనీ గ్రామ అభివృద్ధిని విస్మరించి గ్రామ ప్రజల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందంటూ సోమవారం వేకువజాము నుంచి నిరుద్యోగ యువత, గామస్తులు ఆందోళన చేపట్టారు.ప్లాంటు గేటు వద్ద ధర్నా నిర్వహించారు.కార్మికులను లోపలికి వెళ్లకుండా అడ్డుకొని ప్లాంట్ కార్యకలాపాలు స్తంభింపజేశారు. గత 30 సంవత్సరాలుగా వేలకోట్ల రూపాయలు తరలించుకుపోతూ అనేక రకాల కాలుష్యాన్ని విడుదల చేస్తూ ప్రజల ప్రాణాలను హరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.గ్రామా భివద్ధికి విడుదల చేస్తున్న సిఎస్ఆర్ నిధులను వేరే ప్రాంతాలకు బదలాయిస్తూ గ్రామానికి అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. కాలుష్యం వలన కనీసం రక్షిత తాగునీరు లేకుండా పోయిందని గ్రామంలో అనేకమందికి అనారోగ్యం బారిన పడుతున్నారని అయినా వేదాంత కంపెనీ చలనం లేకుండా గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించే బాధ్యత మరచి ప్రజలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. వేదాంత కంపెనీ ఉన్నతాధికారులు ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించి గ్రామాన్ని అభివృద్ధి చేసి గ్రామస్తులందరికీ ఉద్యోగ, ఉపాధి,ఆరోగ్య బీమా కల్పించేంతవరకు ఉద్యమాన్ని విరమించేది లేదని అప్పటివరకు రవ్వ ప్లాంటు ను స్తంభింప చేస్తామని హెచ్చరించారు..ఈ నేపథ్యంలో తహశీల్దార్ జవ్వాది వెంకటేశ్వరి, అమలాపురం రూరల్ సిఐ వీరబాబు, ఎస్ఐ జి.వెంకటేశ్వరరావు, రవ్వ ప్లాంట్ అధికారులు సోమన్ దేవ్,సతీష్ లు ఆందోళన కారుల వద్దకు వచ్చి ఆందోళన కారులతో చర్చించి ఆందోళన విరమించాలని కోరారు.ఆర్ డి ఒ వచ్చి తమకు స్పష్టమైన హామీ ఇచ్చేంతవరకు ఆందోళన విరమించేది లేదని వారు తెలిపారు.రాత్రి ఎనిమిది గంటలు కావస్తున్నప్పటికీ ఆందోళన కారులు ఆందోళన కొనసాగిస్తున్నారు. ఆందోళనలో గ్రామానికి చెందిన పిడిఎస్‌యు విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిరావు, సర్పంచ్ జోగి రాజేశ్వరి రాజా, ఎంపిటిసి సభ్యులు పెట్టా అప్పా రావు, జనసేన నియోజకవర్గ ఇన్ ఛార్జ్ శెట్టిబత్తుల రాజబాబు, విసికె పార్టీ జిల్లా అధ్యక్షులు బొంతు రమణ, దళిత సేన అధ్యక్షులు డేవిడ్ అంబేద్కం తదితరులు పాల్గొన్నారు.

ఎస్. యానాంలో రవ్వ ప్లాంట్ వద్ద ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

IN THE COURT OF THE 1st ADDL. JUNIOR CIVIL JUDGE : KAKINADA
O.S. No. 1032 of 2022
Between :
CANARA BANK, Nagamallithota Branch, Kakinada rep. by its Authorized Attorney
Jaleem Jeevanraj ...Plaintiff
and
DURGA KRUPA CHAYA KUMARI AND ANOTHER ...Defendants
To,
D1 : Druga Krupa Chaya Kumari, W/o. D.S.S. Sunder Singh, Aged 55 Years, R/o. D.No. 63-6-20, G-4, Kavitha Apartments, Narasanna Nagar, Kakinada, Kakinada District.
D2 : D.S.S. Sunder Singh, S/o. D. Krupanandam, Aged 55 Years, R/o. D.No. 65-13-3/2, Dwaraka Nagar, Kakinada, Kakinada District.
In the above matter the plaintiff filed the suit against you. The Hon'ble Court pleased to order notice to you for appearance either personally or through Advocate on **20-12-2023 at 10-30 am.** Otherwise the matter will be disposed off in your absence.
G.S.M.N. SWAMY, B.Com, B.L.
G.A.S.S. JYOTHI, B.L, Advocates
KAKINADA. Cell: 9866191397

మహారాజశ్రీ 3వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో : కాకినాడ
I.A. No. 4986/2020
in A.S.S.R. No. 1529/2020
Between :
PANDIRI RAMU ...Petitioner / Appellant
and
N. SURYA RAO & OTHERS ...Respondents / Respondents
3rd Respondent :
Ganta Satyavathi
W/o. Venkanna Dora, Aged 32 Years, Housewife, D.No. 3-17R/6, Venkatapuram Village, Kirlampudi Mandal.
పై నెంబరు అప్పీలు / పిటీషన్లలో పిటీషనరు/Appellant దాఖలు చేసిన అప్పీలు వగైరా గ్రంధంలో నోటీసులు తీసుకొనకుండా 3వ రెస్పాండెంట్ కాలయాపన చేయుటచే శ్రీ కోర్టువారు ఉత్తర్వులుమేరకు ఈ ప్రకటన జారీచేయడమైనది. 3వ రెస్పాండెంట్ **ది. 27-12-2023వ తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు** శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ ఆక్షేపణలు ఉన్న యెడల తెలియపరచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షంలో తీర్మానించడమైనది.
అవసరాల నాగరాజు, B.Sc., B.L., అడ్వకేట్
డో.నెం. 8-13-9/23, Srya బిల్డింగ్,
కాకినాడ. ప్రతాప్ నగర్, కాకినాడ.
ది.11-12-2023 సెల్: 99128 41155

IN THE COURT OF THE 3RD ADDL. DISTRICT JUDGE : KAKINADA
I.A. No. 463/2020
A.S.S.R. 1256/2020
Between :
SALADI TIRUPATHI VENAKTA SATYA SURYA PRAKASA RAO,
S/o. Veeraswamy, Hindu, Aged 58 Years, R/o. D.No. 76-4-32/4, Flat No. C2, Krishna Sai Apartments, Gandhipuram - 2, Rajahmundry. ...Petitioner / Appellant
and
SUNKARA PALLAM RAJU,
S/o. Veera Venkata Satyanarayana, Aged 38 Years, R/o. D.No. 17-1-46/1, Parlovapeta, Kakinada. ...Respondent / Plaintiff
పై నెంబరు పిటీషనులో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టువారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు / సమన్లు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం **ది. 20-12-2023వ** తేదీకి వాయిదా వేసినారు. ఆ రోజు **ఉదయం గం. 10-30 ని॥లకు** పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ, మీ వకీలు గారి ద్వారా గానీ హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై పిటీషను మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం)
M.R. SHARIEF
P. SATISH KUMAR
N. SATYANARAYANA
Advocates
#12-2-25, Dantuvari Street,
KAKINADA. Cell: 9948666679

కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు

ద్వారపూడిలో 'బాబు ష్యూరిటీ'

ప్రజాశక్తి-మండపేట

మండలంలోని ద్వారపూడి గ్రామంలో 7వ రోజు 'బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ' కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జనసేన, టిడిపి శ్రేణులతో కలసి ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు ఇంటింటికీ పర్యటించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల్లో మార్పు మొదలైందన్నారు. రాష్ట్ర అభివద్ధి, సంక్షేమం చంద్రబాబు తోనే సాధ్యం అన్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసి, కల్పవక్షం పోలవరాన్ని సర్వ నాశనం చేసి, ఒక్క కంపెనీ రాకుండా రాష్ట్రంలో రాక్షస పాలన చేస్తున్నారన్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జనసేన, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

'నాదెండ్ల' అరెస్ట్ అప్రజాస్వామికం

జనసేనపార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ తో పాటు పలువురు నేతలను వైజాగ్ పోలీసులు అరెస్ట్ చేయడం అప్రజాస్వామ్యమని ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. సోమవారం ఎంఎల్ఎ వేగుళ్ల విలేకరులతో మాట్లాడుతూ విశాఖలోటైకూన్ జంక్షన్ ను మూసివేసి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుంటే శాంతియుతంగా నిరసన తెలిపి, ఆ కూడలిని తెరవాలని కోరినందుకు వారిని అరెస్ట్ చెయ్యడం దారుణమన్నారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే చర్యలు మానుకోవాలని వైసిపి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వెంటనే టైకూన్ జంక్షన్ తెరవాలని డిమాండ్ చేశారు.

అంబాజీపేట హైస్కూల్లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఘనంగా సుబ్రహ్మణ్య భారతి జయంతి

ప్రజాశక్తి-అంబాజీపేట

మహాకవి అంబాజీపేట హై స్కూల్లో సోమవారం సుబ్రహ్మణ్య భారతి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబాజీపేట హై స్కూల్ హెచ్ఎం కె.సాయిరాం మాట్లాడుతూ భాషలు ఏవైనా భావం ఒక్కటే అనే భావాన్ని పెంపొందించుకోవడం భాషోత్సవం ముఖ్య ఉద్దేశమని అన్నారు. 22 భారతీయ భాషల్లోని పదాలను విద్యార్థుల చేత పలికించారు. ప్రాంతీయ భాషల గురించి తెలుగు ఉపాధ్యాయులు డిఎస్‌వి. రమణారావు వివరిస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బి వెంకటేశ్వరరావు, వి.సత్యనారాయణ, వి.కల్పవల్లి ఎన్.వెంకటేశ్వరరావు, ఎమ్.వెంకటేశ్వరరావు, కోకో పెడ్ ఛైర్మన్ అరిగెల బలరామమూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తుప్పలతో ప్రయాణికులకు తప్పని అవస్థ

ప్రజాశక్తి-ఆత్రేయపురం

లొల్ల వద్ద రోడ్డుకి రెండు వైపులా పెరిగిన తుప్పలు

బొబ్బర్లంక నుంచి అమలాపురం వెళ్లే ఆర్ అండ్ బి రహదారిలో లొల్ల లాకులు నుంచి పార్టీ చెరువు వెళ్లే రోడ్డు వరకు రోడ్డుకు ఇరువైపులా తుప్పలు పెరిగి రోడ్డున మీదకు వచ్చే యడంతో ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారు. శనివారం వచ్చిందంటే వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయానికి వచ్చే భక్తులు ఎదురుగా వచ్చే వాహనాలను తప్పించబోయి తుప్పల్లోకి వెళ్ళని సంఘటనలు లేకపోలేదు. గత శనివారం నిడదవోలుకు చెందిన చెల్లు సత్యనారాయణ భార్యతో తెల్లవారుజామున నాలుగు గంటలకు వాడపల్లి వెంకన్న ఆలయానికి బయలుదేరారు ఎదురుగా వచ్చే వాహనం తప్పించబోయి తుప్పలలోకి వెళ్లిపోవడంతో స్వల్ప గాయాలతో బయటపడ్డారు. గతంలో ఆర్ అండ్ బి అధికారులు రోడ్డు రెండు వైపులా తుప్పలను తొలగించేవారు ఇప్పుడు వారికి మెయింటినెన్స్ నిధులు రాకపోవడంతో పట్టించుకోవడం లేదు. ఉపాధి హామీ చట్టంలో కూడా వీటిని తొలగించక పోవడంతో ప్రయాణికులు నానా అవస్థలు పడి ప్రమాదాలు గురవుతున్నారు ఇప్పటికైనా ఉన్నత అధికారులు రోడ్డు రెండు వైపులా ఉన్న తుప్పలను తొలగించాలని వాహన చోదకులు కోరుకుంటున్నారు.

పగిలిన పైప్‌లైన్.. తాగునీరు వృథా

మరమ్మతులు చేపట్టాలని కోరుతున్న స్థానికులు

ప్రజాశక్తి-మామిడికుదురు

మామిడికుదురులో పైప్‌లైన్ నుంచి వృథాగా పోతున్న నీరు

మామిడికుదురు లో ప్రభుత్వ కార్యాలయాల ఎదురుగా పంట బోదే పూడిక తీత సమయంలో జెసిబి తగిలి తాగునీరు సరఫరా చేసే పైప్ పగిలిపోయింది. గత నాలుగు రోజుల నుంచి తాగు నీరు పంట బోదెలో వధాగా పోతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని సానికులు వాపోతున్నారు. పైప్ లీకేజీతో నాలుగు రోజులుగా తాగు నీరు అందక త్రీవ ఇబ్బందులు పడుతున్నామని సానికులు అందోళన చెందుతున్నారు. తక్షణమే సంబంధిత అధికారులు మరమ్మతులు చేపట్టి తాగునీరు అందించాలని కోరుతున్నారు.

వేగాయమ్మ పేటలో ఐక్య క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-రామచంద్రపురం

ఐక్య క్రిస్మస్ వేడుకల్లో కేక్ కట్ చేస్తున్న ఎంపిపి భవాని

ద్రాక్షారామ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో వేగాయమ్మ పేటలో గల ఎన్‌డిసిచర్చిలో సోమవారం ఐక్య క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. మండల పరిషత్ అధ్యక్షులు అంబటి భవాని ముఖ్యఅతిథిగా హాజరై క్రిస్మస్ కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిసెంబర్ నెలలో క్రైస్తవులు అంతా జరుపుకునే క్రిస్మస్ వేడుకలు ప్రేమ, స్నేహం అభిమానాలకు ప్రతిరూపమని వివరించారు. ప్రేమ శాంతి అనే సందేశం జీసస్ ప్రపంచానికి అందించారని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో అంబటి నెహ్రూ, మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు ఏసు పాదం, గౌరవ అధ్యక్షులు విజయరాజు, పాస్టర్ సురేష్, రాక్ చర్చి పాస్టర్ కనికెళ్ళ ఆనంద కుమార్, నక్క సతీష్, పాస్టర్ పోతు చిన్నారావు, కొర్నియేలు తదితరులు పాల్గొన్నారు

IN THE COURT OF THE FIRST ADDITIONAL JUNIOR CIVIL JUDGE : TANUKU
O.S. 218 / 2022
Between :
Plaintiff : కొరకూటి రామదాసు
మరియు
Defendants : గన్ని శివరామకృష్ణ వగైరాలు
Plaintiff తరపున వేయించిన ప్రకటన
సదరు పై నెంబరు ప్రోనోటు దావాలో ప్రతివాది చనిపోయినందున 2 టు 4 ప్రతివాదులు అయిన **గన్ని అలియాస్ వాకలపూడి అనిత, భర్త. శివరామకృష్ణ,** లెక్చరర్, రెండంతస్తుల బిల్డింగు అప్‌స్టైర్ పోర్షన్, ఈ.టి.వి రాజు ఇంటి వెనుక వీధి, వెంకట నారాయణ నగర్, పాలంగి, ఉండ్రాజవరం మండలం, తూ.గో.జిల్లా. **3వ ప్రతివాది : గన్ని మోహిత్, తండ్రి. శివరామకృష్ణ,** మైనర్, **4వ ప్రతివాది : గన్ని బాబు, తండ్రి. శివరామకృష్ణ,** మైనర్, 3, 4 ప్రతివాదులు మైనర్ల గార్డియన్ తల్లి, **2వ ప్రతివాది : గన్ని అలియాస్ వాకలపూడి అనిత, భర్త. శివరామకృష్ణ,** లెక్చరర్, రెండతస్తుల బిల్డింగు అప్‌స్టైర్ పోర్షన్, ఈ.టి.వి రాజు ఇంటి వెనుక వీధి, వెంకట నారాయణ నగర్, పాలంగి, ఉండ్రాజవరం మండలం, తూ.గో.జిల్లా అనువారికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా పై నెంబరు దావాలో ఎన్ని పర్యాయములు మీకు సమన్లు కట్టినను అమలు కానందుకు శ్రీ కోర్టువారి ఉత్తర్వుల పై ఈ ప్రకటన ద్వారాగా మీకు తెలియజేయునది - మీరు **ది 24.01.2024 సం.రం తేదీన** పై కోర్టు వారి ఎదుట ఉదయం గం.10-00 లకు స్వయంగా గాని, ప్లీడరు ద్వారాగా గాని హాజరై పై నెంబరు దావాలో మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను లేనిచో మీ పరోక్షమందు తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.
కె.ఎస్. వెంకటేశ్వర్లు,
తణుకు అడ్వకేట్, తణుకు.
తేది.09.12.2023 ఫోన్ : 91333 01921

విలేకరులతో మాట్లాడుతున్న ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు

వనసమారాధన విజయవంతంపై హర్షం

ప్రజాశక్తి-మండపేట

స్థానిక గొల్లపుంతకాలనీలో వైసిపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వనసమారాధన విజయవంతం పట్ల ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వనసమారాధనకు నియోజకవర్గ నలుమూలల నుంచి కుటుంబ సభ్యులతో కలసి వచ్చిన ప్రజలకు కతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కషి చేసిన వారిని మంగళవారం కార్యాలయం ఆవరణలో సత్కరించ నున్నట్లు తెలిపారు. సమావేశంలో వైసిపి నాయకులు రెడ్డి రాజబాబు, పోతంశెట్టి వరప్రసాద్, పిల్లా వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

హెక్టారుకు రూ.30 వేలు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలి

దెబ్బతిన్న వరిచేలను టిడిపి నాయకులు

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

ఉప్పలగుప్తంలో తడిచిన పనులను పరిశీలిస్తున్న టిడిపి బృందం

తుపాను వల్ల నష్టపోయిన రైతులకు ప్రభుత్వం హెక్టారుకు రూ.30 వేలు ఇన్ పుట్ సబ్సిడీ అందించి ఆదుకోవాలని టిడిపి రైతు కమిటీ బందం డిమాండ్ చేసింది.మురళీ కష్ణంరాజు, భీమ్ శంకర్, సత్తిబాబు, మట్ట మహాలక్ష్మి ప్రభాకర్, స్వామి నాయుడులతో ఐదుగురు సభ్యుల టిడిపి రైతు కమిటీ బందం అమలాపురం నియోజకవర్గ టిడిపి ఇన్ ఛార్జ్ అయితాబత్తుల ఆనందరావు,-ాయకులతో కలిసి పెదగాడవిల్లి, ఉప్పలగుప్తం తదితర గ్రామాల్లో పర్యటించి తుపానుకు దెబ్బతిన్న వరిచేలను పరిశీలించారు .పంట నష్టాలపై రైతులతో మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమలాపురం నియోజకవర్గంలో మొత్తం 13 వేల ఎకరాల్లో వరి పంట సాగు చేయగా సుమారు 6,500 ఎకరాల్లో వరిచేలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. నష్టపోయిన రైతులకు బీమా వంద శాతం అమలు చేసి రైతు కోరుకున్న విత్తనాలు వంద శాతం సబ్సిడీపై అందించాలని డిమాండ్ చేశారు.పంట చేతికి వచ్చే సమయంలో కురిసిన అకాల వర్షాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని వాతావరణ శాఖ ముందుగానే తుపాను ముప్పు ఉందని తెలిపినప్పటికీ ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకోలేదని విమర్శించారు. చంద్రబాబు సిఎంగా ఉన్న సమయంలో ఇటువంటి ప్రకతి విపత్తులు జరిగిన వెంటనే చంద్రబాబే స్వయంగా వచ్చి దగ్గరుండి పర్యవేక్షించడమే కాకుండా భవిష్యత్తు కార్యాచరణ కోసం అక్కడి నుండే ప్రణా ళికలు రూపొందించి రైతులను ఆదుకునేవారని గుర్తు చేశారు. బందం వెంట టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు మాజీ జెడ్‌పిటిసి సభ్యుడు దేశంశెట్టి లక్ష్మీ నారాయణ, టిడిపి మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ, తెలుగు రైతు మండల అధ్యక్షుడు పెమ్మిరెడ్డి సత్యనారాయణ, వేగిరాజు వెంకటరాజు, అల్లాడ సోంబాబు, మంచెం బాబి, అకేటి పెద్ద, సత్తిబాబు,చీకట్ల ఏసుబాబు, కన్నీడి రమేష్ తదితరులు ఉన్నారు.

రక్తదానం చేసిన యువత

ప్రజాశక్తి-అంబాజీపేట

అమలాపురం ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు 16 మంది యువత సోమవారం రక్తదానం చేశారు. రక్తదానం చేసిన ప్రశాంత్, ఎల్.అనిల్,పి.కార్తీక్, పి.మధుసూదన్, ఎల్.సుధీర్, ఎల్.కార్తీక్, పి.దుర్గ, ఎమ్.అనిల్‌గౌడ్, కె.దుర్గారావు, పి.సతీష్, కె.శ్రీను తదితరులను యోగా శ్రీనివాస్ తో పాటు పలువురు అభినందించారు.

CHANGE OF NAME
My Old name is **ESWARI BAI GADDISETTI** and my Changed / New name is **VATTURI EESWARI.**
VATTURI EESWARI, W/o.Vatturi Srinivas Rao, D.No.3-254, Palangi, Undrajavaram Mandal - 534216, E.G.Dist., A.P.

ప్రకటన
మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
EP 21/2021 - O.S. 258/2013
Between:
శ్రీ అమామ్ కోటేశ్వర రావు - DHR / వాది
Vs
1) శ్రీ ఉన్నమట్ల ఏసురత్నం (Died)
2) శ్రీమతి ఉన్నమట్ల సౌభాగ్యం (Died)
3) శ్రీ ఉన్నమట్ల రాహుల్
4) కుమారి ఉన్నమట్ల ప్రియ అశ్విని -JDRs / ప్రతివాదులు
పై నెంబరు **E.P.** గ్రంథములో **DHR** పిటీషన్ షెడ్యూల్ ఆస్థిని (ఇల్లు) వేలం వేయించి తన బాకీని ఇప్పించమని కోరుచూ **E.P.** దాఖలు చేసి యున్నారు. అందులో 3వ **JDR**కి కోర్టువారి ద్వారా పోస్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు పంపించినప్పటికి సమన్లు అందుకొనియుండలేదు. కావున **ది.06-12-2023వ తేదీ** కోర్టు వారి ఆదేశానుసారం ఈ ప్రకటన ద్వారా 3వ **JDR** కి సమన్లు పంపించడమైనది. కావున 3వ **JDR** స్వయముగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ **ది.03-01-2024వ తేది ఉదయం 10.30 గం.లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై మీ అభ్యంతరములు తెలియజేయవలసిఉన్నది. అలా చేయని యెడల పై పిటీషను యొక్క పరిహారము మీ పరోక్షమున తీర్మానము చేయుదురని కోర్టు వారి ఆదేశానుసారం 3వ **JDR** కు తెలియజేయడమైనది.
ఇట్లు
S.V.V.సూర్య నారాయణ B.Sc., B.L.
అడ్వకేట్, ఉనకరమల్లి,
ప్రదేశం : కొవ్వూరు నిడదవోలు మండలం, తూ.గో.జిల్లా.
తేదీ : 12-12-2023 సెల్ : 94409 33563, 87905 27745

ప్రకటన
మహారాజ శ్రీ కొవ్వూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
EA 35/2022, EP 180/2015, O.S. 18/2011.
శ్రీమతి కొండేపాటి సుజాత, ...పిటీషనర్/ DHR
మరియు
1) శ్రీ షేక్ చాంద్ బాషా (Died),
2) షేక్ ఫాతిమా బేగం వగైరా,
...రెస్పాండెంట్స్/ Proposed LRs
To :
రెస్పాండెంట్స్ :
2) Shaik Phatima Begum, W/o Chand Basha, D.No.2-12-15, HDFC Bank Street, Nidadavole, E.G.Dist.
3) Shaik Dariya Saheb, S/o Chand Basha, D.No.2-12-15, HDFC Bank Street, Nidadavole, E.G.Dist.
4) Shaik Raiba Bashi, D/o Chand Basha, D.No.2-12-15, HDFC Bank Street, Nidadavole, E.G.Dist.
5) Shaik Rehana Sultana, D/o Chand Basha, D.No.2-12-15, HDFC Bank Street, Nidadavole, E.G.Dist.
పై నెంబరు EA సంగతులు తెలియజేయు నిమిత్తం 2 to 5 రెస్పాండెంట్స్ / Proposed LRs కు కోర్టు ద్వారాను మరియు రిజిస్టర్ పోస్టు ద్వారాను ఎన్ని పర్యాయాలు నోటీసులు పంపినప్పటికి సదరు 2 to 5 రెస్పాండెంట్స్ / Proposed LRs బుద్ధి పూర్వకముగా Avaid చేయుచున్న కారణంగా శ్రీకోర్టు వారు ఉత్తర్వుల ప్రకారం పేపరు ప్రచురణ ద్వార EA సంగతులు తెలియజేయడమైనది. పై నెంబరు గ్రంథములో మీకు ఏమైనా అభ్యంతరములు వున్న యెడల ది. 30-12-2023 వ తేదీన ఉదయం 10-30 ని॥లకు శ్రీ కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కానీ, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల తెలియపర్చుకోవచ్చును. లేని యెడల వారి పరోక్షమున తీర్మానించడమగునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.
వాయిదా 30-12-2023.
ఆత్కూరి సత్యనారాయణ
వాది తరపు అడ్వకేట్, కొవ్వూరు
కొవ్వూరు తూ॥గో॥జిల్లా, ఆంధ్రప్రదేశ్.
తేది.09-12-2023. సెల్ : 98498 47197.